---

ఛ వాడికి నా మీద ప్రేమ లేదు హీ డజంట్ లవ్ మీ యు నో నో..హీ లవ్స్ యు హీ లవ్స్ యు సోమచ్

ఔనా ఎంత ఊ... ఎంతంటే.. ఆ...

మొదటిసారి నువ్వు నన్ను చూసినప్పుడు కలిగినట్టి కోపమంత

మొదటిసారి నేను మాట్లాడినప్పుడూ పెరిగినట్టి ద్వేషమంత

మొదటిసారి నీకు ముద్దు పెట్టినప్పుడూ జరిగినట్టి దోషమంత

చివరిసారి నీకు నిజం చెప్పినప్పుడూ తీరినట్టి భారమంత ఓ... ఇంకా

హో తెల్లతెల్లవారి పల్లెటూరిలోనా అల్లుకున్న వెలుగంతా

పిల్ల లేగదూడ నోటికంటుకున్న ఆవుపాల నురగంతా

హో చల్లబువ్వలోన నంజుకుంటు తిన్న ఆవకాయ కారమంతా

పెళ్లి ఊడు కొచ్చి తుళ్ళి ఆడుతున్న ఆడపిల్ల కోరికంత

బేబీ హీ లవ్స్ యు లవ్స్ యు లవ్స్ యు సోమచ్ ||2||

హే... అందమైన కాలకింద తిరిగే నేలకున్న బరువంతా

నీలి నీలి నీ కళ్ళలోన మెరిసే నింగికున్న వయసంతా

చల్లనైన నీ శ్వాసలోన తొణికే గాలికున్న గతమంతా

చుర్రుమున్న నీ చూపులోన ఎగసే నిప్పులాంటి నిజమంతా

బేబీ హీ లవ్స్ యు లవ్స్ యు లవ్స్ యు సోమచ్ ||2||

హేయ్... పంటచేలలోని జీవమంతా ఘంటసాల పాట భావమంతా

పండ గొచ్చినా పబ్బమొచ్చినా వంటశాలలోని వాసనంతా

కుంభకర్ణుడి నిద్దరంతా ఆంజనేయుడీ ఆయువంతా కృష్ణమూర్తిలో లీలలంతా రామలాలి అంత

బేబీ హీ లవ్స్ యు లవ్స్ యు లవ్స్ యు సోమచ్ ||2||



Contributed By: Narayana Swamy

www.telugulyrics.org

---

పచ్చి వేపపుల్ల చేదు అంతా... చేదు రచ్చబండపైన వాదనంతా

అర్థమైనా కాకపోయినా భక్తి కొద్ది విన్న వేదమంతా

ఏటి నీటిలోన జాబిలంతా... జాబిలీ ఏట ఏట వచ్చె జాతరంతా... జాతరా

ఏకపాత్రలో నాటకాలలో నాటుగోలలంత

బేబీ హీ లవ్స్ యు లవ్స్ యు లవ్స్ యు సోమచ్ ||2||

అల్లరెక్కువైతే కన్న తల్లి వేసే మొట్టికాయ చనువంత

జల్లు పడ్డ వేళ పొంగి పొంగి పూసే మట్టిపూల విలువంతా

హో... బిక్కుబిక్కుమంటు పరీక్ష రాసే పిల్లగాడి బెదురంత

ఆ... లక్షమందినైన సవాలు చేసే ఆటగాడి పొగరంత

బేబీ హీ లవ్స్ యు లవ్స్ యు లవ్స్ యు సోమచ్ ||2||

ఎంత దగ్గరైన నీకు నాకు మధ్యవున్న అంతులేని దూరమంతా

ఎంత చేరువైన నువ్వు నేను కలసి చేరలేని తీరమంతా

ఎంత ఓర్చుకున్న నువ్వు నాకు చేసే జ్ఞాపకాల గాయమంతా

ఎంత గాయమైన హాయిగానే మార్చే ఆ తీపి స్నేహమంతా

బేబీ హీ లవ్స్ యు లవ్స్ యు లవ్స్ యు సోమచ్ ||2||

www.telugulyrics.org